E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 07-09-2025 (వారం) ఆదివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



చంద్రగ్రహణం ఎఫెక్ట్..
» 3లో

ప్రభుత్వ బ్యాంకులకు రెండు రోజుల మంథన్
» 4లో




మగాళ్లూ..కన్యత్వం గురించి లైట్ తీస్కోండి..అది ఒక్కరాత్రి మేటర్
» 5లో



జీఎస్టీ' మద్దతుకు ధన్యవాదాలు.. రాష్ట్రాలకు నిర్మలా సీతారామన్ లేఖ
» 3లో



వారికి ఆరాధ్యుడు.. వీరికేమో అక్కసు:
» 6లో



# కనులపండువగా గణేశుడి నిమజ్జనం



» ప్రశాంతంగా ఖైరతాబాద్, బాలాపూర్ గణేశుల నిమజ్జనం
» తన కార్యాలయంలో పరిస్థితిని సమీక్షించిన డీజీపీ

ఈకబురు, హైదరాబాద్: ఖైరతాబాద్ మహా గణపతి, బాలాపూర్ వినాయకుడి శోభాయాత్రలు ప్రశాంతంగా ముగిశాయి. ఖైరతాబాద్ గణేశ్ శోభాయాత్ర ఉదయం 6.30కి ప్రారంభించాల్సి ఉండగా, 7.30కి ప్రారంభమైంది. ని మజ్జనం మధ్యాహ్నం 1.30కి పూర్తికావాలని టార్గెట్‌గా పెట్టుకున్నా 1:05 గంటలకే పూర్తి చేయగలిగారు. ఇక, బాలాపూర్ గణపతి శోభాయాత్ర కొన్ని అడ్డంకుల వల్ల రెండు గంటలు ఆలస్యమైనా సాయంత్రం 6:11 గంటలకు నిమజ్జనం పూర్తి చేశారు. నగరంలో మొత్తం 12,030 విగ్రహాలు నమోదు కాగా శుక్రవారం వరకు 7,500, శనివారం సాయంత్రానికి మరో 650 నిమజ్జనమయ్యాయి. పెద్ద విగ్రహాల్లో ఇంకా 4,500 విగ్రహాల నిమజ్జనం కావాల్సి ఉంది.

తరువాయి 2లో



## భక్తులతో కరచాలనం చేస్తూ... సెల్ఫీలు దిగుతూ

» హుస్సేన్‌సాగర్‌ని ఆకస్మికంగా సందర్శించిన సీఎం
» సామాన్యుడిలా నిమజ్జన వేడుకను వీక్షించిన రేవంత్‌రెడ్డి

ఈకబురు, హైదరాబాద్: నారాయణగూడ, హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ఎలాంటి హంగూ ఆర్భాటాలు ఎక్కువ మంది భద్రతా సిబ్బంది లేకుండా ఒక సామాన్యుడిలా హుస్సేన్‌సాగర్ వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ప్రాంతాన్ని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. ట్రాఫిక్ నిలిపివేత, వాహనాల దారిమళ్లింపులు లేకుండా కేవలం మూడు వాహనాల కాన్వాయ్, నలుగురైదుగురు వ్యక్తిగత సిబ్బందితో ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్(నెక్లెస్ రోడ్డు)లో ఖైరతాబాద్ వినాయకుడిని నిమజ్జనం చేసిన క్రేన్4 వద్దకు సీఎం చేరుకున్నారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తుల మధ్య చేరుకుని...

తరువాయి 2లో

# రూ.12 వేల కోట్ల డ్రగ్స్ సీజ్

» హైదరాబాద్ చర్లపల్లిలోని డ్రగ్స్ ఫ్యాక్టరీ
» కెమికల్ ఫ్యాక్టరీ మాటున భారీగా నిషేధిత మెఫెడ్రోన్ డ్రగ్ తయారీ
» హైదరాబాద్ చర్లపల్లిలోని ఫ్యాక్టరీపై మహారాష్ట్ర క్రైం బ్రాంచ్ పోలీసుల దాడి
» 5.968 కిలోల మెఫెడ్రోన్
» 35,500 లీటర్ల రసాయనాలు
» 950 కిలోల మిథైలిన్ డైక్లోరైడ్ పొడి, ఇతర పదార్థాలు స్వాధీనం
» ఫ్యాక్టరీ నిర్వాహకుడు సహా మరొకరి అరెస్ట్.. వేర్వేరు చోట్ల 11 మందిని పట్టుకున్న మహారాష్ట్ర పోలీసులు
» దేశవ్యాప్తంగా ఈ డ్రగ్స్ సరఫరా...
» బంగ్లాదేశీ మహిళ అరెస్ట్‌తో డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు



తరువాయి 2లో



## అక్షరాల రూ.2.32 కోట్ల ధర పలికిన గణపతి లడ్డూ

ఈకబురు,రంగారెడ్డి జిల్లా బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రిచ్ మండ్ విల్లాస్ లో ప్రతిష్టించిన గణనాథుడి లడ్డూ సరికొత్త రికార్డును సృష్టించింది. పాత రికార్డులను తిరగరాస్తూ రూ.2.31 కోట్ల ధర పలకడం విశేషం. గత సంవత్సరం ఇక్కడ గణేషుడి లడ్డూ రూ.1.87 కోట్ల ధర పలికింది. రిచ్ మండ్ విల్లాస్ లడ్డూ వేలం పాటకు ఒక ప్రత్యేకత ఉంది. అర్వి దియా అనే చారిటబుల్ ట్రస్టు సభ్యులు నాలుగు గ్రూపులుగా ఏర్పడతారు. వారంతా వేలంపాట పాడి దక్కించుకుంటారు. తిరిగి ఆ సొమ్మును ట్రస్టులో జమ చేసి సేవా కార్యక్రమాలకు వినియోగించడం ఇక్కడి ప్రత్యేకత. వేలం పాటలో లడ్డూ దక్కించుకున్న గ్రూపుతోపాటు మిగిలిన గ్రూపుల వాళ్లు పాడిన మొత్తం కూడా వేలంలో కలిపేయడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది.

తరువాయి2లో

# నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు

» కవిత ఆరోపణలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా
» మాజీ మంత్రి హరీశ్‌రావు

తరువాయి 3లో



ఈకబురు,సిద్దిపేట, న్యూస్‌టుడే ములుగు: తనపై, భారాసపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తనపై కవిత చేసిన ఆరోపణలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని, తెలంగాణ సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసని, రాష్ట్రాభివృద్ధిలో కార్యకర్తలా పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు. కేసీఆర్ గత పదేళ్లుగా నిర్మించిన ఒక్కో వ్యవస్థను సీఎం రేవంత్‌రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని, రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో అల్లాడుతున్నారని, వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో.. దిగజారుడు రాజకీయాలు మంచివి కావని చెప్పారు. లండన్ పర్యటన ముగించుకొన్న హరీశ్ శనివారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శంషాబాద్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. "కొన్ని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలే ఆమె చేశారు. అలా ఎందుకు చేశారో.. ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు మాట్లాడారో ఆమెకే తెలియాలి. ఎవరో అబద్ధాలు మాట్లాడినంత మాత్రాన అవి నిజాలు అయిపోవు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా ముందున్న కర్తవ్యం. కష్టాల్లో ఉన్న పార్టీని, కార్యకర్తలను ఆదుకోవడం, తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునే దానిపైనే మా దృష్టి ఉంది. మేం రాష్ట్రసాధనకు పోరాటం చేసినవాళ్లం. రాష్ట్రాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగినవాళ్లం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి భారాసను అధికారంలో తెచ్చుకొని ప్రజలు పడుతున్న కష్టాలను తొలగించడానికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతాం" అని హరీశ్‌రావు తెలిపారు.

## లారీ ఎక్కి.. రాళ్లు రువ్వి .మహబూబాబాద్‌లో యూరియా కోసం రైతుల ఆందోళన



» 3లో

# రెండు గ్రామాల రైతులకు యూరియా తెచ్చిన తంటా..



» పలువురికి గాయాలు
» కరీంనగర్ జిల్లాలో ఘటన

ఈకబురు,సైదాపూర్, : యూరియా పంపిణీ తమ గ్రామంలోనే చేయాలని రెండు గ్రామాల రైతులు కొట్టుకున్న ఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లిలో శనివారం చోటుచేసుకుంది. వెన్నంపల్లి సహకార సంఘానికి 330 యూరియా బస్తాలు రాగా.. సంఘం పరిధిలోని నాలుగు గ్రామాల రైతులు శనివారం ఉదయం నుంచి కూపన్లకు బారులు తీరారు. పలువురు రైతులు క్యూలైన్ పాటించకపోవటంతో.. ఎగ్లాస్‌పూర్ గ్రామ రైతులు తమ గ్రామంలోనే పంపిణీ చేయాలన్నారు. లేదు ఇక్కడే పంపిణీ చేయాలని వెన్నంపల్లి రైతులు పట్టుబట్టడంతో గొడవకు దారి తీసింది. రెండు గ్రామాల రైతులు బండరాళ్లు, కట్టెలతో దాడి చేసుకున్నారు.

తరువాయి 2లో



## లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయ్

తరువాయి3లో

# జిల్లాల పర్యటనకు కేటీఆర్



» 10, 11న కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లో పర్యటన
» 13న గద్వాల నియోజకవర్గంలో ర్యాలీ, బహిరంగ సభ
» పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై ఫోకస్

» 3లో

ఈ-కబురు
07- 09 -2025
ఆదివారం
e-kaburu.com

మొదటి పేజీ తరువాయి

# భక్తులతో కరచాలనం చేస్తూ... సెల్ఫీలు దిగుతూ



ఈకబురు, హైదరాబాద్: నారాయణగూడ, హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ఎలాంటి హంగూ ఆర్భాటాలు ఎక్కువ మంది భద్రతా సిబ్బంది లేకుండా ఒక సామాన్యుడిలా హుస్సేన్‌సాగర్ వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ప్రాంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. ట్రాఫిక్ నిలిపివేత, వాహనాల దారిమళ్లింపులు లేకుండా కేవలం మూడు వాహనాల కాన్వాయ్, నలుగురైదుగురు వ్యక్తిగత సిబ్బందితో ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్(నెక్లెస్ రోడ్డు)లో ఖైరతాబాద్ వినాయకుడిని నిమజ్జనం చేసిన క్రేన్4 వద్దకు సీఎం చేరుకున్నారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తుల మధ్య చేరుకుని... శోభాయమానంగా సాగుతున్న గణనాథుల నిమజ్జన వేడుకను వీక్షించారు. నిమజ్జన ఏర్పాట్ల గురించి సీఎంకు కలెక్టర్ హరిచందన వివరించారు. ఆ తరువాత భక్తులకు అభివాదం చేస్తూ, వారితో కరచాలనం చేస్తూ ఆయన ముందుకు కదిలారు. కొంతదూరం వారితో కలిసి కాలినడకన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఏర్పాట్లు ఎలా ఉన్నాయని వారిని ఆరా తీశారు. కారు డోరు వద్ద నిలబడి భక్తులకు అభివాదం చేస్తూ సచివాలయం వరకు వెళ్లారు. వినాయకులకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపైకి ముఖ్యమంత్రిని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఆహ్వానించారు. కండువా వేసి సన్మానించారు. భక్తులను ఉద్దేశించి మాట్లాడాలని కోరగా ఆయన సున్నితంగా తిరస్కరించారు. 'గణపతి బప్పా మోరియా' అని నినదించారు. భక్తులతో కరచాలనం చేస్తూ.. సెల్ఫీలు దిగుతూ ఉత్సాహపరిచారు. శోభాయాత్ర ప్రశాంతంగా సాగేందుకు కృషి చేస్తున్న అన్ని విభాగాల సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యేవరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. సీఎం వెంట ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి ఉన్నారు. గతేడాది కూడా నిమజ్జన ఏర్పాట్లను రేవంత్‌రెడ్డి పరిశీలించారు.

మొదటి పేజీ తరువాయి

# రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ సీజ్



ఈకబురు,భాగ్యనగరం శివారులో కొంతకాలంగా భారీ స్థాయిలో సాగుతున్న డ్రగ్స్ తయారీ రాకెట్ గుట్టురట్టయింది. రసాయన కర్మాగారం మాటున డ్రగ్ మాఫియా నడుపుతున్న డ్రగ్స్ ఫ్యాక్టరీపై మహారాష్ట్ర క్రైం బ్రాంచి పోలీసుశాఖ మెరుపుదాడి చేసింది. ఏకంగా రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ తయారీ ముడిపదార్థాలను స్వాధీనం చేసుకుంది.

చర్లపల్లి పారిశ్రామికవాడలోని నవోదయ కాలనీలో ఉన్న వాగ్దేవి ల్యాబ్స్ కెమికల్ ఫ్యాక్టరీలో శుక్రవారం సోదాలు చేపట్టి 5.968 కిలోల నిషేధిత మెఫిడ్రోన్ (ఎండీ) మాదకద్రవ్యంతోపాటు 35,500 లీటర్ల ఇతర రసాయనాలు, 19 పెట్టెల్లోని 950 కిలోల మిథెలిన్ డైక్లోరైడ్ (ఎండీసీ) పొడి, ఎండీ తయారీకి వాడే ఇతర రసాయనాలను పట్టుకుంది. అలాగే వాగ్దేవి ల్యాబ్స్ నిర్వాహకుడు శ్రీనివాస్ విజయ్ వోలేటి, అతనితో కలిసి పనిచేస్తున్న తానాజీ పందరినాథ్ పటావ్‌రేలను అరెస్టు చేసింది.

ఈ మేరకు మహారాష్ట్రకు చెందిన మిరా-భయందర్, వసాయ్-విరార్ (ఎంబీవీవీ) పోలీసు కమిషనరేట్ సీపీ నికేత్ కౌశిక్ శనివారం స్థానిక మీడియాకు వెల్లడించారు. నెల రోజులుగా కొనసాగుతున్న ఈ ఆపరేషన్‌లో చర్లపల్లిలో పట్టుబడిన ఇద్దరితో సహా మొత్తం 13 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల్లో ఒక బంగ్లాదేశీ యువతి సైతం ఉన్నట్లు చెప్పారు. నిందితుల నుంచి 27 మొబైల్ ఫోన్లు, మూడు కార్లు, ఒక టూవీలర్ స్వా□దీనం చేసుకున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ నెట్‌వర్క్‌కు, అంతర్జాతీయంగా డ్రగ్ నెట్‌వర్క్‌లకు సైతం హైదరాబాద్ శివారులో తయారయ్యే ఎండీ డ్రగ్ సరఫరా అవుతున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చామన్నారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.

**ముంబైలో లింకులతో.. హైదరాబాద్‌లో వెలుగులోకి..**

ఈ కేసును థానే జిల్లాలోని ఎంబీవీవీ పోలీసులు చిన్న లింక్ ద్వారా వెలుగులోకి తెచ్చారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం మిరా రోడ్ ఈస్ట్‌లోని నివసించే బంగ్లాదేశీ యువతి ఫాతిమా మురాద్‌క్ అలియాస్ మొల్లా (23) మెఫిడ్రోన్ (ఎండీ) డ్రగ్‌ను విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఆగస్టు 8న కాశీమిరా బస్టాప్ దగ్గర ఫాతిమాను అదుపులోకి తీసుకొని ఆమె నుంచి 105 గ్రాముల ఎండీ డ్రగ్‌ను పోలీసులు స్వా□దీనం చేసుకున్నారు. ఈ డ్రగ్‌ను తాను హైదరాబాద్ నుంచి కొన్నట్లు నిందితురాలు పేర్కొనడంతో ఆమె ఇచ్చిన సమాచారం ప్రకారం డ్రగ్ నెట్‌వర్క్‌లోని మరో 10 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించుకున్న అక్కడి పోలీసులు.. హైదరాబాద్ శివారులోని చర్లపల్లి ప్రాంతంలో ఉన్న ఒక ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారవుతున్నట్లు నిర్ధారణకు వచ్చి ఆపరేషన్ చేపట్టారు.

**కెమికల్ ఫ్యాక్టరీ ముసుగులో డ్రగ్స్ తయారీ దందా..**

భారీగా డ్రగ్స్ తయారీ దందాకు తెరతీసిన శ్రీనివాస్ విజయ్ వోలేటికి రెండు కంపెనీలు ఉన్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. వాటిల్లో వాగ్దేవి ల్యాబ్‌ను నవోదయ కాలనీలో 2020లో ప్రారంభించారు. కోవిడ్ సంబంధిత మందులు ఇందులో తయారవుతున్నాయి. అలాగే 2015లో నాచారంలో వాగ్దేవి ఇన్నోసైన్స్ పేరిట ఆర్ అండ్ డీ సంస్థను ఏర్పాటు చేశారు. అయితే కెమికల్ ఫ్యాక్టరీ పేరిట బయటికి చూపుతూ లోపల డగ్స్ తయారీ దందాకు నిర్వాహకులు తెరతీసినట్లు తెలిసింది.

**కట్టెల లోడ్ వాహనాల్లో..**

కట్టెల లోడ్ వాహనాల్లో ముడి సరుకుతోపాటు తయారు చేసిన డ్రగ్స్‌ను శ్రీనివాస్ విజయ్ వోలేటి తరలించే వాడని సమాచారం. ఈ క్రమంలో నాలుగేళ్ల క్రితం గోడౌన్ కోసమని చర్లపల్లి, నవోదయనగర్ ప్లాట్ యజమానిని సంప్రదించి అద్దెకు తీసుకొని వాగ్దేవి ల్యాబ్‌ను ప్రారంభించారు. కంపెనీలో ఎప్పుడూ ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు మినహా మరెవరు కనిపించే వారు కాదని.. ఉదయమంతా గేటు మూసేసి ఉండేదని చుట్టుపక్కల కంపెనీల వారు పేర్కొన్నారు. రాత్రిళ్లు డ్రమ్ముల్లో రసాయనాలు, కట్టెల లోడ్‌ల వాహనాలు వచ్చేవని చెప్పారు. అప్పుడప్పుడూ ఘాటైన వాసనలు వచ్చినా రసాయన సంస్థలో ఇది మామూలే కదా అనుకునేవారమని చెప్పుకొచ్చారు. కాగా, స్థల యజమానికి ఏడాదిగా అద్దె కూడా చెల్లించట్లేదని తెలిసింది.

మొదటి పేజీ తరువాయి

# అక్షరాల రూ.2.32 కోట్ల ధర పలికిన గణపతి లడ్డూ



పాత రికార్డులను తిరగరాస్తూ రూ.2.31 కోట్ల ధర పలకడం విశేషం. గత సంవత్సరం ఇక్కడ గణేషుడి లడ్డూ రూ.1.87 కోట్ల ధర పలికింది. రిచ్‌మండ్ విల్లాస్ లడ్డూ వేలం పాటకు ఒక ప్రత్యేకత ఉంది. అర్వి దియా అనే చారిటబుల్ ట్రస్టు సభ్యులు నాలుగు గ్రూపులుగా ఏర్పడతారు. వారంతా వేలంపాట పాడి దక్కించుకుంటారు. తిరిగి ఆ సొమ్మును ట్రస్టులో జమ చేసి సేవా కార్యక్రమాలకు వినియోగించడం ఇక్కడి ప్రత్యేకత. వేలం పాటలో లడ్డూ దక్కించుకున్న గ్రూపుతోపాటు మిగిలిన గ్రూపుల వాళ్లు పాడిన మొత్తం కూడా వేలంలో కలిపేయడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో ఇక్కడి లడ్డూకు భారీ మొత్తం ధర పలుకుకుతోంది. వచ్చిన డబ్బుతో ఆర్పి దియా చారిటబుల్ ట్రస్ట్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా విద్య, వైద్యం, ఆరోగ్య, ఇతర కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఇక్కడికి విల్లాస్ లో ఉన్న స్థానికులతో ఇతర ప్రాంతాలు, దేశ విదేశాల్లో ఉన్న తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు సైతం ఇక్కడ నిర్వహించే వేలం పాటలో డబ్బులు ఇవడం గొప్ప విషయం. అయితే ఆర్వి దియా ట్రస్ట్ సేవలపై మాజీ క్రికెటర్ కపిల్ దేవ్‌తో పాటు ఎంతోమంది ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. శుక్రవారం రాత్రి పొద్దు పోయాక వేలంపాట నిర్వహించిన నిర్వాహకులు శనివారం వినాయకుడిని నిమజ్జనం నిర్వహిస్తారు.

మొదటి పేజీ తరువాయి

# కనులపండువగా గణేశుడి నిమజ్జనం



**ప్రశాంతంగా నిమజ్జనాలు: డీజీపీ**

రాష్ట్రంలో గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుగుతోందని డీజీపీ డాక్టర్ జితేందర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వినాయక విగ్రహాల నిమజ్జనాల ప్రక్రియను.. శనివారం డీజీపీ తన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో సమీక్షించారు. అనంతరం శాంతి భద్రతల అదనపు డీజీ మహేశ్ ఎం భగవత్, పీఅండ్ ఎల్ఐజీ ఎం.రమేశ్, శాంతి భద్రతల ఏఐజీ రమణకుమార్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో నిమజ్జనోత్సవాలను సీనియర్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే చేస్తూ, డీజీపీ కార్యాలయం, బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. భద్రత విధుల్లో పోలీసులతో పాటు ఎక్సైజ్, అటవీ, ఆర్‌పీఎఫ్, టీజీఎస్పీ బెటాలియన్లు తదితర శాఖల సిబ్బంది కూడా పాల్గొంటున్నారని చెప్పారు. ఈసారి ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా నిమజ్జనం విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులు సూచిస్తున్న భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని డీజీపీ కోరారు.

**బాలాపూర్ లడ్డూ రూ.35 లక్షలు సొంతం చేసుకున్న దశరథ్‌గౌడ్**

బడంగ్‌పేట్: ఎంతో ఉత్కంఠగా ఎదురు చూసిన బా లాపూర్ గణనాథుడి లడ్డూను కర్మన్ ఘాట్‌కు చెందిన చైతన్య స్టీల్, సి మెంట్ వ్యాపారి లింగాల దశరథ్ గౌడ్ రూ.35 లక్షలకు వేలంపాటలో సొంతం చేసుకున్నారు. గతేడాది కన్నా ఈసారి రూ.5 లక్షలు అధికంగా పలకడం విశేషం. ఈ సందర్భంగా బాలాపూర్ ఉత్సవ సమితి అధ్య క్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి.. లడ్డూ గ్రహీతను ఘనంగా సన్మానించారు.




మొదటి పేజీ తరువాయి

# రెండు గ్రామాల రైతులకు యూరియా తెచ్చిన తంటా..



వెన్నంపల్లి సహకార సంఘానికి 330 యూరియా బస్తాలు రాగా.. సంఘం పరిధిలోని నాలుగు గ్రామాల రైతులు శనివారం ఉదయం నుంచి కూపన్లకు బారులు తీరారు. పలువురు రైతులు క్యూలైన్ పాటించకపోవటంతో.. ఎగ్లాస్‌పూర్ గ్రామ రైతులు తమ గ్రామంలోనే పంపిణీ చేయాలన్నారు. లేదు ఇక్కడే పంపిణీ చేయాలని వెన్నంపల్లి రైతులు పట్టుబట్టడంతో గొడవకు దారి తీసింది. రెండు గ్రామాల రైతులు బండరాళ్లు, కట్టెలతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో రెండు గ్రామాలకు చెందిన పలువురు రైతులు స్వల్పంగా గాయపడగా, వెన్నంపల్లికి చెందిన గోపాల్‌రెడ్డి అనే రైతు తీవ్రంగా గాయపడ్డారు. రైతులు అక్కడితో ఆగకుండా సహకార సంఘం కార్యాలయంలోకి చొరబడి అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు.. రైతులకు నచ్చజెప్పి గొడవకు దారితీసిన పరిస్థితులపై విచారణ చేపట్టారు. మండలంలోని వెన్కేపల్లి గ్రామ సహకార సంఘం వద్ద సుమారు నాలుగు గంటల పాటు రైతులు యూరియా కోసం ఎండలో నిరీక్షించారు.జ్జనం నిర్వహిస్తారు.

మొదటి పేజీ తరువాయి

## జీఎస్టీ మద్దతుకు ధన్యవాదాలు.. రాష్ట్రాలకు నిర్మలా సీతారామన్ లేఖ



ఈ-కబురు:జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. పీటీఐతో మాట్లాడిన ఆమె .. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు.

"జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియజేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశా" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.

రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. "తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరింది" అని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ కొత్త రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

మొదటి పేజీ తరువాయి

## ఉ.కొరియాలో 'అమెరికా ఆపరేషన్' విఫలమైన వేళ!



ఈకబురు,అమెరికాఉ.కొరియా మధ్య దౌత్య సంబంధాలు క్షీణస్థితిలో ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉత్తర కొరియా (North లో నిఘా పరికరాన్ని అమర్చేందుకు అగ్రరాజ్యం గతంలో ఓ ఆపరేషన్ చేపట్టిందట. అత్యంత రహస్య ఆపరేషన్లు నిర్వహించే నేవీ సీల్ బృందం దీనిని చేపట్టినట్లు సమాచారం. అయితే, ఆ సమయంలో కమాండోలు జరిపిన కాల్పుల్లో పలువురు ఉ.కొరియా పౌరులు మృతి చెందడంతో ఈ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేసినట్లు అమెరికా వార్తా సంస్థ ది న్యూయార్క్ టైమ్స్ తాజా కథనంలో పేర్కొంది. ఇదే అంశంపై మీడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ.. ఆ విషయాలేమీ తనకు తెలియదని చెప్పడం గమనార్హం.

**ఏమిటీ మిషన్..?**

కిమ్ జోంగ్ ఉన్‌కు సంబంధించి ప్రైవేటు కమ్యూనికేషన్‌ను నిరోధించే ఓ ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఉత్తర కొరియాలో అమర్చాలని అమెరికా భావించిందట. తద్వారా నిఘా సమాచారాన్ని వాషింగ్టన్‌కు అందజేయాలన్నది వారి లక్ష్యం. ఇటువంటి అత్యంత రిస్క్‌తో కూడిన మిషన్ చేపట్టాలంటే అధ్యక్షుడి ఆమోదం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే, 2019లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న ట్రంప్.. ఈ టాప్‌సీక్రెట్ నేవీ సీల్ ఆపరేషన్‌కు ఆమోదం తెలిపారని సమాచారం. ఈ మిషన్‌కు సంబంధించి 25 మందికిపైగా అధికారులు, సైనిక సిబ్బందిని ఇంటర్వ్యూ చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం పేర్కొంది.

**రంగంలోకి రెడ్ స్క్వాడ్రన్..**

ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత అమెరికాఉ. కొరియా మధ్య 2018లో దౌత్య చర్చలు మొదలయ్యాయి. ఆ క్రమంలోనే కిమ్ సామ్రాజ్యంలో నిఘా పరికరాన్ని అమర్చాలనే ప్రణాళికను పెంటగాన్ రచించింది. ఇందుకోసం అణు సామర్థ్యం కలిగిన జలాంతర్గామిని ఉ.కొరియా తీరానికి పంపించి.. అక్కడ నుంచి రెండు మినీ సబ్‌మెరైన్ల ద్వారా ఒడ్డుకు చేరుకొని నిఘా పరికరాన్ని అమర్చాలనేది ప్లాన్. ఒసామా బిన్ లాడెన్‌ను మట్టుబెట్టిన 'రెడ్ స్క్వాడ్రన్' యూనిట్‌లోని సీల్ బృందానికి ఈ పనిని అప్పజెప్పింది. అత్యంత సున్నితమైన, రహస్య ఆపరేషన్‌లను చేపట్టేందుకు అమెరికా దీనిని 1980లో రూపొందించింది.

భారత్, రష్యాలకు దూరమయ్యాం

ఉత్తర కొరియా ఆపరేషన్ కోసం ఇందులో ఉండే కమాండోలు కొన్ని నెలలపాటు రిహార్సల్స్ చేశారు. అయితే, ఉత్తరకొరియా సరిహద్దు ఆంక్షల కారణంగా డ్రోన్లు, ఇతర సాంకేతికత వినియోగించే అవకాశం లేకపోవడం 'సీల్'కు సవాలుగా మారింది. కేవలం శాటిలైట్ ఇమేజ్‌లపైనే ఆధారపడడంతో రియల్‌టైమ్ సమాచారం లభించే అవకాశం లేకుండా పోయింది. అయినప్పటికీ ఆపరేషన్‌కు నేవీ సీల్ ముందుకెళ్లింది.

**ఆ రోజు రాత్రి..**

వియత్నాంలో (2019) కిమ్‌తో ట్రంప్ భేటీ అయ్యేందుకు సిద్ధమవుతున్న సమయంలోనే.. ఓ రోజు రాత్రి 'సీల్' తన ఆపరేషన్‌ను మొదలుపెట్టింది. నలుపురంగు సూట్‌లు, నైట్‌విజన్ అద్దాలతోపాటు నిఘాకు చిక్కని ఆయుధాలు ధరించిన కమాండోలు అనుకున్న విధంగా తీరానికి చేరుకున్నారు. లక్ష్యాన్ని పూర్తిచేసే అదే సమయంలో వారికి ఓ ఊహించని పరిణామం ఎదురైంది. ఉత్తర కొరియాకు చెందిన ఓ చిన్న బోటు వారి సమీపానికి వచ్చింది. తమవైపు ఫ్లాష్‌లైట్‌లు వేయడంతో ముప్పు ఎదురైందని గ్రహించిన సీల్ బృందం వారిపై కాల్పులు జరిపింది. సెకన్లలోనే బోటులో ఉన్న వారు ప్రాణాలు కోల్పోయారు. దీంతో అప్రమత్తమైన 'సీల్'.. నిఘా పరికరాన్ని అమర్చకుండానే తమ ఆపరేషన్‌ను అక్కడితోనే ముగించినట్లు తాజా కథనం పేర్కొంది. 2005లో జార్జ్ డబ్ల్యూ బుష్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇదే బృందం ఉ.కొరియాలో కోవర్టు ఆపరేషన్ చేపట్టిందట. అయినా ఇప్పటికీ దీనిపై ఎటువంటి బహిరంగ సమాచారం లేదు. అయితే, తాజా ఆపరేషన్ గురించి ట్రంప్ యంత్రాంగం అమెరికా కాంగ్రెస్‌లోని కీలక సభ్యులకూ తెలియజేయలేదని, ఇది ఆందోళనకర విషయమని తాజా కథనం వెల్లడించింది.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్..



**నేటి మధ్యాహ్నం శ్రీవారి ఆలయం మూసివేత**

ఈకబురు,చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3.30 నుంచి సోమవారం వేకువజాము 3 గంటల వరకు తిరుమల శ్రీవారి ఆలయం మూతపడనుంది. ఆదివారం రాత్రి 9.50 గంటలకు చంద్రగ్రహణం మొదలై సోమవారం వేకువజామున 1.31 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణానికి 6 గంటల ముందు ఆలయ తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సోమవారం ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటలకు శ్రీవారి దర్శనం మొదలవుతుంది. అయితే శనివారం సాయంత్రానికే సర్వదర్శన క్యూలైన్ బాట గంగమ్మ ఆలయం వరకు వ్యాపించింది. ఈ క్రమంలో వీరందరికీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలలోపు దర్శనం పూర్తిచేయించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాగా, ఆదివారం నాటి ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలతోపాటు పౌర్ణమి గరుడసేవను కూడా టీటీడీ రద్దు చేసింది. మరోవైపు గ్రహణం కారణంగా అన్నప్రసాద కేంద్రాన్ని ఆదివారం సాయంత్రం 3 గంటలకే మూసివేస్తారు. తిరిగి సోమవారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ క్రమంలో తిరుమలలోని పలు ప్రదేశాల్లో దాదాపు 30 వేల అన్నప్రసాద ప్యాకెట్లను అందించేలా ప్రణాళికలు రూపొందించారు. డగ్స్ తయారీ దందాకు నిర్వాహకులు తెరతీసినట్లు తెలిసింది.

కట్టెల లోడ్ వాహనాల్లో..

కట్టెల లోడ్ వాహనాల్లో ముడి సరుకుతోపాటు తయారు చేసిన డ్రగ్స్‌ను శ్రీనివాస్ విజయ్ వోలేటి తరలించే వాడని సమాచారం. ఈ క్రమంలో నాలుగేళ్ల క్రితం గోడౌన్ కోసమని చర్లపల్లి, నవోదయనగర్ ప్లాట్ యజమానిని సంప్రదించి అద్దెకు తీసుకొని వాగ్దేవి ల్యాబ్‌ను ప్రారంభించారు. కంపెనీలో ఎప్పుడూ ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు మినహా మరెవరు కనిపించే వారు కాదని.. ఉదయమంతా గేటు మూసేసి ఉండేదని చుట్టుపక్కల కంపెనీల వారు పేర్కొన్నారు. రాత్రిళ్లు డ్రమ్ముల్లో రసాయనాలు, కట్టెల లోడ్‌ల వాహనాలు వచ్చేవని చెప్పారు. అప్పుడప్పుడూ ఘాటైన వాసనలు వచ్చినా రసాయన సంస్థలో ఇది మామూలే కదా అనుకునేవారమని చెప్పుకొచ్చారు. కాగా, స్థల యజమానికి ఏడాదిగా అద్దె కూడా చెల్లించట్లేదని తెలిసింది.

## నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు

"కొన్ని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలే ఆమె చేశారు. అలా ఎందుకు చేశారో.. ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు మాట్లాడారో ఆమెకే తెలియాలి. ఎవరో అబద్ధాలు మాట్లాడినంత మాత్రాన అవి నిజాలు అయిపోవు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా ముందున్న కర్తవ్యం. కష్టాల్లో ఉన్న పార్టీని, కార్యకర్తలను ఆదుకోవడం, తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునే దానిపైనే మా దృష్టి ఉంది. మేం రాష్ట్రసాధనకు పోరాటం చేసినవాళ్లం. రాష్ట్రాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగినవాళ్లం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి భారాసను అధికారంలో తెచ్చుకొని ప్రజలు పడుతున్న కష్టాలను తొలగించడానికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతాం" అని హరీశ్‌రావు తెలిపారు.

ఎర్రవల్లిలో కేసీఆర్‌తో హరీశ్ భేటీ

శంషాబాద్ విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌లోని తన నివాసానికి వెళ్లిన హరీశ్‌రావు అక్కడి నుంచి బీహెచ్‌ఈఎల్, జగ్‌దేవ్‌పూర్‌లో పార్టీ నేతలను పరామర్శించి అనంతరం మధ్యాహ్నం ఎర్రవల్లికి చేరుకున్నారు. అక్కడ పార్టీ అధినేత కేసీఆర్‌తో భేటీ అయ్యారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శంబీపూర్‌రాజు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల శాసనసభలో చోటుచేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారాస ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం.. ఆమె హరీశ్‌రావు, సంతోష్‌రావులపై ఆరోపణలు చేయడం వంటి అంశాలపై మాట్లాడినట్లు తెలిసింది.యూరియా సమస్యతో పాటు వరద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పోరాడాలని నిర్ణయించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో పార్టీని ఏ విధంగా సన్నద్ధం చేయాలనే దానిపై చర్చించినట్లు భారాస వర్గాలు వెల్లడించాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లిన తర్వాత కేటీఆర్, హరీశ్‌లు సాయంత్రం మరోమారు కేసీఆర్‌తో సమావేశమైనట్లు తెలిసింది.



## పభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయ్

**కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి**

**సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టీకరణ**

ఈకబురు,ఢిల్లీ: తొందరపాటుతో చేస్తున్న లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అభిప్రాయపడ్డారు. చట్టాలను లోపరహితంగా తీర్చిదిద్దడానికి భాగస్వాములందరితో సంప్రదించాలని సూచించారు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో ఈ కసరత్తు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'క్షేత్రస్థాయి వాస్తవాలు, రాజ్యాంగ సవరణలు, చట్టాల ప్రభావాలను ఎప్పటికప్పుడు అంచనా వేయాల్సి ఉంది. చట్టాలు అమల్లోకి వచ్చిన దశాబ్దాల తర్వాతైనా ఏ సవరణలు నిజంగా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయన్న అంశాన్ని నిపుణులు, మేధావులు విశ్లేషించాలి. దీనిద్వారా ఆ మార్పులు కేవలం లాంఛనప్రాయంగానే ఉన్నాయా.. వ్యవస్థ ఉద్దేశాన్ని నెరవేర్చాయా.. వాటిని తదుపరి సవరించాల్సిన అవసరం ఉందా.. అని నిర్ధారించుకోవాల్సి ఉంది' అని అభిప్రాయపడ్డారు. తమిళనాడులోని కట్టన్‌కులత్తూర్‌లో ఉన్న ఎస్‌ఆర్‌ఎం స్కూల్ ఆఫ్ లాలో శనివారం 'లెక్స్‌పోజియం 2025 ద క్రాడిల్ ఫర్ ఫ్యూచర్ జ్యూరిస్ట్స్' పేరుతో నిర్వహించిన జాతీయ కాంక్లేవ్‌లో ఆయన కీలకోపన్యాసం చేశారు. ఈ కాంక్లేవ్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్, సీనియర్ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పాల్గొన్నారు.

మౌలిక వసతుల బాధ్యత ప్రభుత్వాలదే..

న్యాయ వ్యవస్థలో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజల అవసరాలను తీర్చేలా కోర్టులను మలచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టం చేశారు. 'సకాలంలో ఖాళీలను భర్తీ చేసి, ప్రాసిక్యూటర్లను నియమించడంపైనే న్యాయ వ్యవస్థ సమర్థత ఆధారపడి ఉంటుంది. మనం ఇప్పుడు పరిపాలనా జోక్యం అతిగా ఉన్న కాలంలో నివసిస్తున్నాం. పేలవంగా రూపొందించిన అతి నిబంధనలు ఎక్కువ వివాదాలను సృష్టిస్తున్నాయి. ఈ సంస్కృతే కేసుల పెండింగ్ భారాన్ని పెంచుతోంది. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి. లేదంటే ప్రజలకు కోర్టులను ఆశ్రయించడం మినహా మరో గత్యంతరం ఉండదు' అని పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్లకు స్వతంత్రత కల్పించాలి

'ప్రస్తుత నేర న్యాయ వ్యవస్థలో విచారణ ప్రక్రియే శిక్షగా మారింది. దీన్ని సరిదిద్దడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నుంచే సంస్కరణలు మొదలుపెట్టాలి. వారికి సంపూర్ణ స్వతంత్రతనిచ్చి కోర్టులకే జవాబుదారీగా ఉండేలా చూడాలి. తప్పులకు పోలీసులనూ జవాబుదారీ చేయాలి. లేదంటే తప్పుగా, నిదానంగా జరిగే దర్యాప్తులు అమాయక ప్రజల అనవసర నిర్బంధానికి దారితీస్తాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్, టంగుటూరి ప్రకాశం, పటేల్, సి.రాజగోపాలాచారి.. వలస పాలకుల అన్యాయానికి వ్యతిరేకంగా దేశాన్ని జాగృతం చేశారు. న్యాయవాదులైన వీరంతా దేశం కోసం నిర్వహించిన పోరాటంలో తమ స్వేచ్ఛను త్యాగం చేశారు. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రచన, శాసన వ్యవస్థల రూపకల్పనలోనూ న్యాయవాదులు కీలకపాత్ర పోషించారు. న్యాయ వ్యవస్థపై ఉన్న గురుతర బాధ్యతను వారి వారసత్వం గుర్తు చేస్తోంది. కానీ ప్రస్తుత రోజుల్లో శాసన వ్యవస్థలోకి కొద్దిమంది న్యాయవాదులే ప్రవేశిస్తున్నారు. ప్రస్తుతం ఎదుటివారి దురదృష్టాన్ని లాభదాయకంగా మార్చుకుంటున్నారన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ఫీజు కోసం వాళ్లు ఒక కారణాన్ని సృష్టిస్తారని.. ఎంత చెడులోనైనా మెరిట్స్‌ను, ఎంత మంచిలోనైనా లోపాలను చూపుతారని, 5 రూకలు ఈ రోజు నేరస్థుణ్ని సృష్టిస్తే.. పది రూకలు రేపు వారి మరకను చెరిపేస్తాయన్న నానుడి ఉంది. న్యాయవాదులు ఆర్థిక ప్రయోజనాలకు అతీతంగా పనిచేయాలి' అని జస్టిస్ ఎన్.వి.రమణ సూచించారు.

వైవిధ్యానికి ప్రాధాన్యమివ్వాలి

'ధర్మాసనాల్లో వైవిధ్యం, సమ్మిళితం ఉండాలి. 75 ఏళ్ల సుప్రీంకోర్టు చరిత్రలో ఇప్పటివరకూ 11 మంది మహిళలే న్యాయమూర్తులు కాగలిగారు. మన వ్యవస్థలు మన సామాజిక స్వరూపాన్ని ప్రతిబింబించాలి. మనకు గొప్ప రాజ్యాంగం ఉన్నా రాజ్యాంగ వ్యవస్థ సమర్థంగా పనిచేయడం లేదు. దాన్ని సరిగా అమలు చేసేలా కృషి చేసి... రాజ్యాంగం లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రయత్నించాలి' అని జస్టిస్ ఎన్.వి.రమణ పిలుపునిచ్చారు.



## లారీ ఎక్కి.. రాళ్లు రువ్వి.. మహబూబాబాద్‌లో యూరియా కోసం రైతుల ఆందోళన



ఈకబురు,నెహ్రూసెంటర్, నర్సంపేట, : మహబూబాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో శనివారం రైతుల ఆందోళనతో.. పోలీసు బందోబస్తు మధ్య రైతులకు యూరియా పంపిణీ చేయాల్సి వచ్చింది. రైతులు ఉదయం నుంచే బారులు తీరారు. ఈ సమయంలో లారీ లోడు రాగా సగం బస్తాలను ఇక్కడ దింపి.. మిగిలినవి శనిగపురం పీఏసీఎస్‌కు తరలించాలనుకున్నారు. కానీ, అక్కడున్న రైతులు లారీని ముందుకు కదలనీయలేదు. వ్యవసాయ అధికారులు వచ్చాక యూరియా పంపిణీ చేస్తామని సిబ్బంది చెప్పడంతో మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిరీక్షించారు. అయినా ఇవ్వకపోవడంతో కొందరు రైతులు ఆగ్రహంతో లారీపైకి ఎక్కి బస్తాలను తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు.మరికొందరు లారీపైకి రాళ్లు రువ్వగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఓ మహిళా రైతు సొమ్మసిల్లిపడిపోయారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేరుకుని నచ్చజెప్పడంతో రైతులు శాంతించారు. సంబంధిత అధికారులు వచ్చి ఆధార్‌కార్డుపై ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున 600 బస్తాలు పంపిణీ చేశారు. తర్వాత వచ్చే లోడుకు టోకెన్లు ఇవ్వాలని కొందరు కేంద్రంలోకి చొచ్చుకెళ్తుండగా.. యూరియా వచ్చిన తర్వాత పట్టాదారు పాస్ పుస్తకం ద్వారా పంపిణీ చేస్తామని వ్యవసాయ అధికారులు సర్దిచెప్పారు. అలాగే వరంగల్ జిల్లా నర్సంపేట పీఏసీఎస్ కేంద్రం వద్ద వరుసలో నిల్చున్న వారిలో ముగ్గురు మహిళలు స్పృహ తప్పి పడిపోయారు.

## జిల్లాల పర్యటనకు కేటీఆర్

ఈకబురు, హైదరాబాద్:: స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జిల్లాల పర్యటనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీ రామారావు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దిశగా పార్టీ కేడర్‌ను సమాయత్తం చేయడంపైనా దృష్టి పెట్టనున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేలా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 10, 11 తేదీల్లో కొత్తగూడెం, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేటీఆర్ పర్యటించనున్నారు.13న గద్వాల నియోజకవర్గంలో జరిగే ర్యాలీ, బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొంటారు. సుమారు వారం రోజులుగా ఎర్రవల్లి నివాసంలోనే ఉంటున్న కేటీఆర్.. కేసీఆర్‌తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తన సోదరి, ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడంతో పార్టీలో నెలకొన్న గందరగోళానికి తెరపడిందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో జరుగనున్న ఎన్నికలపై కేటీఆర్ దృష్టి కేంద్రీకరించారు. దసరా పండుగ లోపు వీలైనన్ని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు షెడ్యూలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించిన నియోజకవర్గాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు లక్ష్యంగా ఇతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తల చేరికల వ్యూహానికి పదును పెడుతున్నారు. కాగా, ఈ నెల 13న గద్వాల పర్యటనలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవ్ బీఆర్ఎస్‌లో చేరనున్నారు.

ఎర్రవల్లి నివాసానికి నేతల క్యూ..

సీనియర్ నేత హరీశ్‌రావు లక్ష్యంగా ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు చేసిన నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం కేసీఆర్ ఎర్రవల్లి నివాసానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. లండన్ నుంచి తిరిగివచ్చిన హరీశ్‌రావు కూడా వెళ్లారు. ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ తదితరులు కేటీఆర్‌తో భేటీ అయ్యారు. వారంతా కేసీఆర్‌ను కూడా కలిసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు పార్టీ తదుపరి కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. కేసీఆర్‌ను హరీశ్‌రావు మర్యాదపూర్వకంగానే కలిశారని, ఈ భేటీలో ఎమ్మెల్సీ కవిత అంశం ప్రస్తావనకు రాలేదని తెలిసింది.



# అమ్మకాల్లో సరికొత్త రికార్డ్!..

## ఐదు నెలల్లో 20వేల మంది కొన్నారు

మహీంద్రా అండ్ మహీంద్రా భారత దేశ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్‌లో తనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానం ఏర్పాటు చేసుకుంది. కంపెనీ బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ కార్లను లాంచ్ మంచి అమ్మకాలను పొందుతోంది. ఈ కార్లు ఐదు నెలల్లోనే 20,000 యూనిట్ల అమ్మకాలను సాధించాయి.భారతీయ విఫణిలో మహీంద్రా ఎలక్ట్రిక్ కార్లకు మంచి డిమాండ్ ఉండటంతో..కంపెనీ పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి చకన్ ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచింది.సంస్థ జనవరి, జూన్ 2025 మధ్య 19,915 యూనిట్లను తయారు చేసి, డీలర్లకు 19,070 యూనిట్లను సరఫరా చేసింది. ఇప్పుడు ఉత్పత్తిని 8,000 యూనిట్లు పెంచింది. రాబోయే రోజుల్లో ఈ సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉంది.మొత్తం బుకింగ్‌లలో XEV 9e వాటా 59 శాతంతో అగ్ర స్థానంలో ఉంది. బీఈ 6 సేల్స్ 6.41 శాతం ఉన్నాయి. రెండు SUVలు ప్రీమియం "ప్యాక్ త్రీ" వేరియంట్‌లకు బలమైన ప్రాధాన్యతను ఇస్తున్నాయి. ఇది హైఎండ్ ఫీచర్లకు డిమాండ్‌ను హైలైట్ చేస్తుంది. నెలవారీ అమ్మకాల వృద్ధి బలంగా ఉంది.



## ఈయూకు పెరిగిన భారత డీజిల్ ఎగుమతులు



అగస్టులో 137 శాతం జంప్

భారత్ నుంచి యురోపియన్ యూనియన్(ఈయూ)కు చేసే చమురు ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. ఏడాది ప్రాతిపదికన ఆగస్టు నెలలో 137 శాతం డీజిల్ఎగుమతులు పుంజుకున్నాయి. ఇవి రోజుకు సుమారు 2,42,000 బ్యారెల్స్(బీపీడీ)కు చేరుకున్నాయి. 2026 జనవరిలో రష్యన్ క్రూడాయిల్ నుంచి శుద్ధి చేసిన ఉత్పత్తులపై ఈయూ నిషేధం విధించడమే ఇలా దేశీయ డీజిల్ ఎగుమతులు పుంజుకోవడానికి కారణమని తెలుస్తుంది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురుతో శుద్ధి చేసిన ఉత్పత్తులపై ఈయూ ఆంక్షలు విధించింది. ఇవి వచ్చే ఏడాది జనవరి నుంచి అమల్లోకి రానున్నాయి. దానికి ముందే యురోపియన్ కొనుగోలుదారులు ఇంధన సరఫరాలపై ప్రభావం పడకుండా ఉండేందుకు జాగ్రత్త పడుతున్నారు. అందులో భాగంగా ఇండియా వంటి దేశాల్లో రిఫైనరీ కంపెనీలతో శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులను సరఫరా చేయాలనేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. దాంతో ఇండియాలో ఈయూకు చేసే డీజిల్ ఎగుమతులు పెరిగాయి.

భారత కంపెనీలకు ప్లస్

రష్యా ఎగుమతులపై ఈయూ, జీ7 దేశాలు ధరల పరిమితి, ముడిచమురు ఆంక్షలు విధించాయి. దాంతో భారతీయ రిఫైనరీలు డిస్కౌంట్ ధరలకు రష్యా ముడి చమురును దిగుమతి చేసుకొని, శుద్ధి చేయడం, చట్టబద్ధంగా డీజిల్, జెట్ ఇంధనాన్ని యూరప్‌కు తరలించడం పెరిగింది. భారతీయ రిఫైనరీలు ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ, ఎంఆర్‌పీఎల్ ఈ ఎగుమతులను పెంచడానికి డిస్కౌంట్ క్రూడ్‌ను భారీగా దిగుమతి చేసుకుంటున్నాయి. 2024 మొదటి మూడు త్రైమాసికాల్లో ఈయూకు ఇంధన ఎగుమతులు ఏడాది ప్రాతిపదికన 58% పెరిగాయి.

రష్యా చమురుపై ఆంక్షలు ఎందుకు?

రష్యన్ క్రూడ్ నుంచి శుద్ధి చేసిన ఉత్పత్తుల తయారీపై ఈయూ ఆంక్షలు విధించింది. రష్యాఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాకు ఆదాయాన్ని తగ్గించేందుకు జీ7 దేశాలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ ఆంక్షలు 2026 జనవరి నుంచి అమల్లోకి రానున్నాయి. రవాణా, వ్యవసాయం, పరిశ్రమలకు డీజిల్ కీలకం. డీజిల్, డీజిల్ గ్రేడ్ క్రూడాయిల్ సరఫరాలో రష్యా అగ్రస్థానంలో ఉంది.

# వాటిపై సుంకాలు ఎత్తివేత!

'డొనాల్డ్ ట్రంప్' శుక్రవారం.. సుంకాల నుంచి గ్రాఫైట్, టంగ్‌స్టన్, యురేనియం, బంగారు కడ్డీలు, ఇతర లోహాలను మినహాయించాలని, సిలికాన్ ఉత్పత్తులపై సుంకాలు విధించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కొత్త మార్పు సోమవారం నుంచి అమల్లోకి వస్తుంది. అమెరికా అధికారుల సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడి ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఈ ప్రకటన తరువాత విమాన భాగాలు, జెనరిక్ ఔషధాలు, దేశీయంగా పండించలేని, తవ్వలేని లేదా సహజంగా ఉత్పత్తి చేయలేని కొన్ని ఉత్పత్తులు, ప్రత్యేక సుగంధ ద్రవ్యాలు, కాఫీ వంటి వాటికి కూడా భవిష్యత్తులో సుంకాల నుంచి విముక్తి కలిగించే అవకాశం ఉంటుందని సమాచారం.

కొన్ని రోజుల క్రితం యూఎస్ కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ తీర్పు వ్యాపారులను దిగ్భ్రాంతికి గురి చేసింది. బులియన్ దిగుమతి పన్నులకు లోబడి ఉంటుందని సూచించడం కొంత గందరగోళానికి గురిచేసింది. ఆ తరువాత బంగారు కడ్డీలను సుంకాల నుంచి మినహాయించాలనే ఆలోచన తెరమీదకు వచ్చింది.

సుంకాలు మాత్రమే కాకుండా.. కొన్ని ఒప్పందాల విషయంలో కూడా ట్రంప్ సంచనలం సృష్టించారు. ఇవి దేశంలోని కీలకమైన మార్కెట్లకు అంతరాయం కలిగించవచ్చని, అమెరికాలో పండించలేని లేదా ఉత్పత్తి చేయలేని వస్తువుల ధరలను పెంచుతాయని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ట్రంప్.. అంతరిక్షం, కొన్ని ఎలక్ట్రానిక్స్, వైద్య పరికరాలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానంలో ఉపయోగించే కీలకమైన పదార్థాలతో సహా అనేక ఖనిజాలపై పరస్పర సుంకాలను ఎత్తివేయడం మొదలుపెట్టారు.

సూడోఎఫెడ్రిన్, యాంటీబయాటిక్స్, ఇతర ఔషధాల వంటి ఫార్మాస్యూటికల్స్ వంటివన్నీ.. ఇప్పటికే వాణిజ్య శాఖ దర్యాప్తుకు లోబడి ఉన్నాయి. కాబట్టి ఇవి కూడా సుంకాల నుంచి ఉపసమయం పొందుతున్నాయి. అయితే.. సిలికాన్ ఉత్పత్తులతో పాటు, రెసిన్, అల్యూమినియం హైడ్రాక్సైడ్‌లపై సుంకాలను విధిస్తున్నారు.



## ప్రభుత్వ బ్యాంకులకు రెండు రోజుల మంథన్




ప్రభుత్వరంగ బ్యాంకుల (పీఎస్‌బీలు) రెండు రోజుల మంథన్ కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక శాఖ ఈ నెల 12, 13వ తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనుంది. ప్రభుత్వరంగ బ్యాంక్‌ల చీఫ్‌లు, ఇతర ముఖ్య అధికారులు ఇందులో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తదుపరి తరం సంస్కరణలపై చర్చించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.చివరిగా 2022 ఏప్రిల్‌లో ఇదే తరహా కార్యక్రమం జరిగింది. సేవల అందుబాటును పెంచడం, అత్యుత్తమ సేవలకు సంబంధించి (ఈఏఎస్ఈ) సంస్కరణలను ఆర్థిక సేవల విభాగం మార్గదర్శకంలో చేపట్టొచ్చని పేర్కొన్నాయి. కస్టమర్ సేవలను ఎలా మెరుగుపరచాలి, డిజిటైజేషన్, హెచ్ఆర్ ప్రోత్సాహకాలు, కార్పొరేట్ గవర్నెన్స్, సహకారం విషయమైన తీసుకోవాల్సిన చర్యలను సూచించాలంటూ చివరి పీఎస్‌బీ మంథన్‌లో ఆరు వర్కింగ్ గ్రూప్‌లను ఏర్పాటు చేయడం గమనార్హం.

## బరువు తగ్గించే మందుల ధరా తగ్గిద్దాం!



**ప్రస్తుత ఖర్చు నెలకు రూ. 14,000-26,000**
**జనరిక్స్ ఆవిష్కరణకు దేశీయ కంపెనీల కసరత్తు**
**అప్పుడు ఖర్చు రూ.3,000-5,000**
**'పేటెంట్' వివాదాలతో అనుకోని జాప్యం**

**హైదరాబాద్**

ఊబకాయం, బరువు తగ్గించడానికి ఉపయోగపడే మందుల ఉత్పత్తి ఇటీవల వరకు మనదేశంలో జరగలేదు. రెండు బహుళజాతి కంపెనీలు తమ మందులు ఇక్కడ విడుదల చేశాక.. వాటి అమ్మకాలు శరవేగంగా పెరుగుతున్నాయి. డెన్మార్క్ ఫార్మాస్యూటికల్ దిగ్గజం నోవో నార్డిస్క్, తన వెగోవీ (జనరిక్ ఔషధం సెమాగ్లుటైడ్) బ్రాండు ప్రీఫిల్డ్ పెన్ ఇంజెక్షన్‌ను ఈ ఏడాది జూన్‌లో మనదేశంలో విడుదల చేసింది. ఊబకాయం, అధిక బరువుతో బాధపడుతున్న వారు ఈ ఇంజెక్షన్ వారానికి ఒకసారి తీసుకోవాలి. ప్రతి నెలా దాదాపు రూ.50 కోట్ల అమ్మకాలను ఇది నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికాకు చెందిన ఎలి లిల్లీ అనే బహుళ జాతి ఫార్మా కంపెనీ మౌంజారో (టిర్జెపటైడ్) బ్రాండును మనదేశంలో విడుదల చేయగా, 4 నెలల్లోనే ఈ మందు రూ.100 కోట్ల అమ్మకాలను అధిగమించింది. ఈ బ్రాండెడ్ మందులు ఎంతో ఖరీదైనా, అమ్మకాలు పెరుగుతున్నాయి. వెగోవీ ఇంజెక్షన్ ధర ఒక డోసుకు రూ.4,366 6,500 కాగా, ఒక వ్యక్తికి నెలకు రూ.17,000 26,000 ఖర్చవుతోంది. మౌంజారో మందుకు నెలకు రూ.14,000 వరకు ఖర్చవుతోంది. ఇందులో 80% తక్కువకే జనరిక్ ఔషధాలు తేవచ్చని ఫార్మా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అంటే నెలకు రూ.3,0005000 శ్రేణిలోనే ఈ మందులు లభిస్తాయన్నమాట.

**24% మందిలో ఈ సమస్య**

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం మన దేశంలో 24% మంది మహిళలు, 23% మంది పురుషులు అధిక బరువు/ ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్నారు. అందువల్ల బరువు తగ్గించే మందుల అవసరం ఎక్కువగానే ఉంది. మనదేశంలో జీఎల్‌పీ1 మందులకు (వెగోవి, మౌంజారో) 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8.80 లక్షల కోట్ల) మార్కెట్ ఉంటుందని గోల్డ్‌మ్యాన్ శాక్స్ ఒక నివేదికలో పేర్కొంది. దీన్ని పరిగణనలోకి తీసుకుని, జనరిక్ మందులను తక్కువ ధరలో విడుదల చేయాలని దేశీయ కంపెనీలు ప్రయత్నాలు చేపట్టాయి. కానీ బహుళ జాతి కంపెనీలతో పేటెంట్ వివాదాలు చోటుచేసుకున్నందున, వీటి విడుదలలో బాగా జాప్యం చోటుచేసుకునే పరిస్థితి కనిపిస్తోంది.

**2026 మార్చి వరకు గడువు**

సెమాగ్లుటైడ్ ఔషధం పేటెంట్ గడువు వచ్చే ఏడాది మార్చిలో తీరిపోతోంది. ఇదే కాకుండా మరో ఆరు ప్రాసెస్ పేటెంట్లు, డివైజ్ పేటెంట్లు ఉన్నాయి. వీటి గడువూ 2026 నుంచి 2040 నాటికి తీరనుంది. అందువల్ల దేశీయ ఫార్మా కంపెనీలు ప్రాసెస్, డివైజ్ పేటెంట్లను ఉల్లంఘించకుండా సెమాగ్లుటైడ్ ఔషధాన్ని ఆవిష్కరించి వచ్చే ఏడాది మార్చి తర్వాత మనదేశంలో, కొన్ని ఇతర దేశాల్లో విడుదల చేయటానికి సన్నద్ధం అవుతున్నాయి. ఈ కంపెనీల్లో సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, నాట్కో ఫార్మా, బయోకాన్, సిప్లా... తదితర కంపెనీలు ఉన్నాయి. కానీ పేటెంట్ వివాదాలను లేవనెత్తటం ద్వారా వచ్చే ఏడాది మార్చి తర్వాత జనరిక్ ఔషధాలు విడుదల కాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు జరుగుతాయని, అందువల్ల ఆ సమయానికి జనరిక్ ఔషధాలను స్థానిక ఫార్మా కంపెనీలు దేశీయ మార్కెట్లో విడుదల చేయలేక పోవచ్చని సంబంధిత వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇతర కంపెనీలకు భిన్నంగా నాట్కో ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ న్యాయపోరాటాన్ని ఎంచుకున్నాయి.

సెమాగ్లుటైడ్ ఔషధాన్ని విడుదల చేయటానికి సిద్ధపడుతున్న భారతీయ కంపెనీలు

డాక్టర్ రెడ్డీస్, సన్ ఫార్మా, ఆల్కెమ్, నాట్కో ఫార్మా, హెటిరో, ఎంఎస్ఎన్ ల్యాబ్స్, సిప్లా, లుపిన్, మ్యాన్ కైండ్ ఫార్మా, జైడస్ లైఫ్‌సైన్సెస్, అరబిందో ఫార్మా, బయోకాన్

డాక్టర్ రెడ్డీస్ వచ్చే ఏడాది మార్చి నాటికి సెమాగ్లుటైడ్ జనరిక్ మందును కెనడాలో, ఆ తర్వాత వెంటనే మనదేశంతో పాటు బ్రెజిల్‌లో విడుదల చేయాలని భావిస్తోంది. దీనికోసం వన్‌సోర్స్ స్పెషాలిటీ ఫార్మా అనే కంపెనీతో తయారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది.

డాక్టర్ రెడ్డీస్, నాట్కో...

'వెగోవీ' బ్రాండు ఔషధాన్ని మనదేశంలో విక్రయిస్తున్న నోవో నార్డిస్క్, ఈ ఏడాది మే నెలలో డాక్టర్ రెడ్డీస్, దాని భాగస్వామి అయిన వన్‌సోర్స్ స్పెషాలిటీ ఫార్మాపై దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సెమాగ్లుటైడ్ ఏపీఐని దిగుమతి చేసుకొని తుది ఔషధాన్ని ఉత్పత్తి చేస్తున్నట్లు, తద్వారా తన పేటెంట్‌ను ఉల్లంఘించినట్లు నోవో నార్డిస్క్ ఆరోపించింది. దీనికి స్పందనగా డాక్టర్ రెడ్డీస్, 'రెవకేషన్ పిటిషన్' దాఖలు చేసింది. పేటెంట్‌లో నావెల్టీ (కొత్తదనం) లేదని వాదించింది. ఈ కేసు తేలాల్సి ఉంది. మరోపక్క నాట్కో ఫార్మా, దిల్లీ హైకోర్టులో నోవో నార్డిస్క్‌పై దావా దాఖలు చేసింది. సెమాగ్లుటైడ్ తయారీలో ప్రాసెస్ పేటెంట్ కానీ, డివైజ్ పేటెంట్ కానీ తాము ఉల్లంఘించటం లేదని, కాబట్టి ఈ ఔషధాన్ని విడుదల చేసే విషయంలో తమకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకారాదని నాట్కో ఫార్మా వాదించింది. ఈ అంశాన్ని ఇరుపక్షాలు సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని న్యాయస్థానం సూచించింది. సెమాగ్లుటైడ్ పేటెంట్ గడువు తీరిపోవటానికి ఏడెనిమిది నెలల ముందే వివాదాలు తలెత్తటాన్ని పరిశ్రమ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. సాధ్యమైనంత వరకూ వివాదాన్ని పొడిగించి వచ్చే ఏడాది మార్చి తర్వాత ఈ మందును విడుదల చేయకుండా దేశీయ ఫార్మా కంపెనీలను కట్టడి చేయటమే లక్ష్యంగా నోవో నార్డిస్క్ ప్రయత్నించవచ్చని స్థానిక ఔషధ పరిశ్రమ నిపుణుడు ఒకరు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మరికొన్ని కంపెనీల మీద కూడా న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని అన్నారు. అదే సమయంలో న్యాయస్థానంలో గెలిచి సాధ్యమైనంత త్వరగా ఈ మందును అందుబాటులోకి తీసుకురావాలని డాక్టర్ రెడ్డీస్, నాట్కో ఫార్మా ప్రయత్నాలు చేస్తున్నాయి. తుది ఫలితం ఎలా ఉంటుందనే దానిపై, తక్కువ ధరలో ఊబకాయం, బరువు తగ్గించే మందులు మనదేశంలో అందుబాటులోకి వచ్చే అంశం ఆధారపడి ఉంటుంది.



# మగాళ్లూ..కన్యత్వం గురించి లైట్ తీస్కోండి..అది ఒక్కరాత్రి మేటర్



సెలబ్రిటీల వ్యాఖ్యలు ఇటీవల రేపుతున్నంత దుమారం మరేవీ రేపడం లేదనేది వాస్తవం. విభిన్న రకాల మాధ్యమాలు అందుబాటులోకి రావడం, వాటిలో వారు తమ అభిప్రాయాలను పంచుకోవడం, అనేక వేదికల మీద ఇంటర్వ్యూలలో మాట్లాడే మాటలు.. వాటిలో ఏ కాస్త తేడా ఉన్నా అవి స్వల్ప కాలంలోనే వైరల్ అయి ఆ సెలబ్రిటీల గొంతులో పచ్చి వెలక్కాయలా మారడం చూస్తూనే ఉన్నాం.అదే విధంగా ఇటీవల మరో సెలబ్రిటీ చేసిందంటూ వెలుగులోకి వచ్చిన వ్యాఖ్యలు పెను సంచలనం కలిగించాయి. సంప్రదాయాలకు, నైతికతకు విలువిచ్చే భారతీయుల మనోభావాలు గాయపడే విధంగా మాజీ మిస్ వరల్డ్ ప్రస్తుత హాలీవుడ్ నటి, పాశ్చాత్యుడిని పెళ్లాడిన ప్రియాంక చోప్రా వ్యాఖ్యానించారంటూ వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ప్రియాంక చోప్రా టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు సరసన రాజమౌళి సినిమాలో కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ మధ్య ఆమె 'కన్యత్వం ఒక రాత్రిలో ముగుస్తుంది, కానీ మర్యాదలు శాశ్వతంగా ఉంటాయి' కాబట్టి మగవాళ్లు కన్యల కోసం వెదకి వేసారి పోవాల్సిన అవసరం లేదనీ మనిషిగా పరస్పర మర్యాదలు ముఖ్యం అంటూ ఆమె చేసిందన్న వ్యాఖ్యల్ని అనేక మాధ్యమాలు హైలెట్ చేశాయి.సహజంగానే ఈ వ్యాఖ్యలు చాలా త్వరగా వైరల్ కావడంతో విపరీతమైన దుమారం చెలరేగింది. దీనిపై అప్పట్లో నెటిజన్లు తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. మొదటి నుంచీ పాశ్చాత్య పోకడల్ని ఇష్టపడే వ్యక్తిగా ప్రియాంక చోప్రా కు ఉన్న పేరు ఈ వ్యాఖ్యలు ఆమే చేసిందంటూ అత్యధికులు నమ్మేందుకు కూడా దోహదం చేసింది. గత కొంత కాలంగా ప్రియాంక మన బాలీవుడ్ సినిమాల కంటే ..హాలీవుడ్ సినిమాల్లో మాత్రమే ఎక్కువగా కనిపిస్తుండడం వంటివి కూడా దీనికి కొంత వరకూ కారణం. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.

ఈ చిచ్చు రాజుకున్న కొన్ని రోజుల తర్వాత తీవ్రత గమనించిన ప్రియాంక నష్ట నివారణ చర్యలకు దిగారు. ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని ఆమె ఖండించారు. ఆ మాటలు తనవి కాదంది, 'ఏదైనా సరే ఆన్‌లైన్‌లో ఉన్నంత మాత్రాన అది నిజం కాదు' అని ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తను ఖండించారు. తనదిగా సూచించే ఈ కోట్ నకిలీదని వైరల్ కావడానికి పన్నిన వ్యూహమని ఆమె ఇన్‌స్ట్రాగామ్‌లో స్పష్టం చేసింది. ఇలా వైరల్ అయ్యేందుకు కూడా కల్పిత కంటెంట్ సృష్టిస్తున్నారని ఆన్‌లైన్ విశేషాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు దాన్ని ధృవీకరించుకోవాలని చోప్రా తన అభిమానులను కోరారు.

# కామెడీ షురూ



హీరో 'అల్లరి' నరేశ్ నటిస్తున్న 65వ సినిమా షురూ అయింది. చంద్రమోహన్ దర్శకత్వం వహిస్తున్న 'నరేశ్ 65' (వర్కింగ్ టైటిల్) చిత్రంలో 'వెన్నెల' కిశోర్, నరేశ్ వీకే, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు చేస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్–హాస్య మూవీస్ బ్యానర్లపై రాజేశ్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా ప్రారంభోత్సవం శనివారం హైదరాబాద్‌లో జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి డైరెక్టర్ బాబీ కెమెరా స్విచ్చాన్ చేయగా, హీరో నాగచైతన్య క్లాప్ కొట్టారు.

దర్శకుడు వీఐ ఆనంద్ ఫస్ట్ షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించగా, దర్శకులు వశిష్ఠ, రామ్ అబ్బరాజు, విజయ్ కనకమేడల స్క్రిప్ట్‌ను నిర్మాతలకు అందజేశారు.

"యునిక్ కాన్సెప్ట్‌స్‌తో ఆకట్టుకున్న కామెడీ కింగ్ నరేశ్ తన కొత్త చిత్రం 'నరేశ్ 65'తో తిరిగి కామెడీ జానర్‌లోకి వచ్చారు. ఈ సినిమాలో ఆయన సరికొత్త పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రం ఫ్యాంటసీ, కామెడీ బ్లెండ్‌తో సరికొత్తగా ఉంటుంది. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది" అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: చేతన్ భరద్వాజ్, కెమెరా: రాంరెడ్డి.




# ఆంధ్రాలో థియేటర్ పెట్టబోతున్న రామ్ చరణ్?



టాలీవుడ్ స్టార్ హీరోలు ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు పలు బిజినెస్‌లు కూడా చేస్తుంటారు. మహేశ్, అల్లు అర్జున్ తదితరులకు రెస్టారెంట్స్, థియేటర్లు ఉన్నాయి. వీళ్లతో పాటు రవితేజ, విజయ్ దేవరకొండ కూడా థియేటర్ వ్యాపారంలోకి వచ్చారు. ఇప్పుడు ఈ లిస్టులోకి మెగా హీరో రామ్ చరణ్ కూడా రాబోతున్నాడని సమాచారం. సోషల్ మీడియాలో ఇందుకు తగ్గట్లే కొన్ని రూమర్స్ వినిపిస్తున్నాయి.మహేశ్ బాబుకి ఏఎంబీ, అల్లు అర్జున్‌కి ఏఏఏ, రవితేజకు ఏఆర్‌టీ, విజయ్ దేవరకొండకు ఏవీడీ పేరుతో మల్టీప్లెక్స్‌లు ఉన్నాయి.

ప్రముఖ నిర్మాత, పంపిణీదారుడు ఆసియన్ సునీల్‌తో కలిసి ఈ హీరోలందరూ థియేటర్ బిజినెస్‌లో భాగస్వాములుగా ఉన్నారు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా ఈ రంగంలోకి రాబోతున్నారట. త్వరలో లాంఛనంగా ఈ విషయాన్ని ప్రకటించనున్నారని తెలుస్తోంది.అయితే పైన చెప్పిన హీరోలందరికీ మల్టీప్లెక్స్‌లు తెలంగాణలోనే ఉన్నాయి. కొన్నిరోజుల క్రితం అల్లు అర్జున్.. తన ఏఏఏ సినిమాస్‌ని వైజాగ్‌లోనూ లాంచ్ చేయబోతున్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కూడా ఆంధ్రాలోనే ఏఆర్‌సీ సినిమాస్ పేరుతో ఓ మల్టీప్లెక్స్ ప్రారంభించబోతున్నారట. ప్రస్తుతం చర్చల దశలో ఉందని, త్వరలో ఎక్కడ నిర్మించాలనేది ఫిక్సవుతారని టాక్ వినిపిస్తోంది. మరి బన్నీలానే చరణ్ కూడా వైజాగ్‌లోనే థియేటర్ నిర్మిస్తాడా? లేదంటే విజయవాడ, తిరుపతి లాంటి ఆప్షన్స్ చూస్తాడా అనేది తెలియాల్సి ఉంది.

రామ్ చరణ్ సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం 'పెద్ది' చేస్తున్నాడు. ఈ ఏడాది ప్రారంభంలో 'గేమ్ ఛేంజర్'తో వచ్చాడు. కానీ ఘోరమైన దెబ్బ పడింది. దీంతో 'పెద్ది' హిట్ కొట్టాలని అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు. బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ చిత్రం.. వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది.

# ఓటీటీలో 'సు ఫ్రమ్ సో'.. అఫీషియల్ ప్రకటన

కన్నడ హిట్ సినిమా 'సు ఫ్రమ్ సో' ఓటీటీలోకి రానుంది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. షనీల్ గౌతమ్, సంధ్య, రాజ్ బి.శెట్టి తదితరులు నటించిన హారర్ కామెడీ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని క్రియేట్ చేసింది. ఈ మూవీకి కథ, దర్శకత్వం జేపీ తుమినాడ్ అందించారు. తెలుగులో ఆగష్టు 8న మైత్రీ మూవీ మేకర్స్ వారు విడుదల చేశారు.

కన్నడలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన 'సు ఫ్రమ్ సో' చిత్రం.. తెలుగులో కూడా ప్రేక్షకులను మెప్పించింది. అయితే, ఈ చిత్రం జియోహాట్‌స్టార్ లో సెప్టెంబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈమేరకు ఆ ఓటీటీ సంస్థ అప్‌కమింగ్ సినిమా జాబితాలో 'సు ఫ్రమ్ సో'ను చేర్చింది. కన్నడతో పాటు తెలుగు, తమిళ్‌లో విడుదల కానుంది. కేవలం రూ.6 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ ఎలాంటి అంచనాల్లేకుండా విడుదలైంది. అయితే, బాక్సాఫీస్ వద్ద ఏకం రూ.40కోట్ల పైచిలుకు వసూళ్లు రాబట్టి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. కథేంటి?కర్ణాటక తీరప్రాంతంలోని ఓ పల్లెటూరు. అశోక్(జేపీ తుమినాడు) అనే కుర్రాడికి ఓ రోజు దెయ్యం పడుతుంది. దగ్గరలోని సోమేశ్వరం అనే ఊరికి చెందిన సులోచన అనే దెయ్యమే ఇతడికి ఆవహించిందని ఊరి ప్రజలందరూ అనుకుంటారు. దీంతో ఎలాగైనా సరే ఈ దెయ్యాన్ని వదిలించాలని ఊరి పెద్ద రవన్న (షనీల్ గౌతమ్).. ఓ స్వామిజీని(రాజ్ బి శెట్టి) తీసుకొస్తాడు. ఆత్మని వదిలించే క్రమంలో ఇది కాస్త ఊరి సమస్యగా మారుతుంది. ఇంతకీ ఆ యువకుడికి నిజంగానే దెయ్యం పట్టిందా? చివరకు ఏమైందనేదే మిగతా స్టోరీ.



# ఘనంగా సైమా అవార్డ్స్ వేడుక

**తగ్గేదే లే అంటూ... 'పుష్ప' మేనరిజమ్‌తో దేవిశ్రీ ప్రసాద్, నవీన్, రష్మిక, అల్లు అర్జున్, సుకుమార్**

ప్రతి ఏడాది నిర్వహించే 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా) వేడుకలు ఈ ఏడాది కూడా ఘనంగా జరుగుతున్నాయి. 13వ సైమా అవార్డు వేడుకని దుబాయ్‌లోని ఎగ్జిబిషన్ సెంటర్, ఎక్స్ పో సిటీలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు తెలుగు చిత్రాలకు అవార్డులు అందజేశారు నిర్వాహకులు. ఉత్తమ సంగీతదర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్, ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్‌గా శంకర్‌బాబు అవార్డులు అందుకున్నారు. 'కల్కి 2898 ఏడి' చిత్రానికి గాను ఉత్తమ చిత్రం అవార్డును నిర్మాత సి. అశ్వనీదత్, ఉత్తమ ప్రతినాయకుడి అవార్డును కమల్‌హాసన్, ఉత్తమ సహాయ నటి అవార్డును అన్నా బెన్‌లకు ప్రదానం చేశారు. ఇదే చిత్రానికి ఉత్తమ సహాయనటుడి అవార్డుకు అమితాబ్ బచ్చన్ ఎంపికయ్యారు.హీరో ఎన్టీఆర్ 'దేవర' చిత్రానికిగాను సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, రచయిత రామజోగయ్య శాస్త్రి, గాయని శిల్పారావు అవార్డు సొంతం చేసుకున్నారు. ఉత్తమ నటుడు (క్రిటిక్స్) తేజ సజ్జా, ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్) ప్రశాంత్ వర్మ, ఉత్తమ నటి (క్రిటిక్స్) మీనాక్షీ చౌదరి... ఇంకా పలు విభాగాల్లో పలువురు తారలు అవార్డులు అందుకున్నారు.




'పుష్ప 2: ది రూల్' చిత్రానికిగాను ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ 'సైమా' అవార్డ్‌ని సొంతం చేసుకున్నారు. 'సైమా' నుంచి ఆయన అందుకున్న ఐదో అవార్డు ఇది. 'సన్నాఫ్ సత్యమూర్తి (2015), రుద్రమదేవి (2016), అల వైకుంఠపురములో (2021), పుష్ప (2022)' వంటి చిత్రాలకుగాను ఇప్పటికే ఆయన నాలుగుసార్లు ఉత్తమ నటుడిగా అవార్డ్స్ అందుకున్నారు.ఇక 'పుష్ప 2: ది రూల్' చిత్రానికి ఉత్తమ నటిగా రష్మికా మందన్నా, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, 'పుష్ప 3' ఉంటుంది: ఇదే వేదికపై 'పుష్ప 3' ఉంటుందా? అని సుకుమార్‌ని యాంకర్ అడగ్గా... అల్లు అర్జున్ వైపు చూశారాయన. ఆ తర్వాత 'ఉంటుంది' అని స్పష్టం చేశారు సుకుమార్.



# రోహిత్ కోహ్లీ లేకుంటేనేం.. 'ఫియర్‌లెస్'గా సాగిపో టీమ్‌ఇండియా!

**ఫియర్‌లెస్' క్రికెట్‌కు టీమ్‌ఇండియా బ్రాండ్ అంబాసిడర్‌గా మారిపోయింది. గత కొన్నేళ్లుగా టీ20 ఫార్మాట్‌లో ఇదే సూత్రంతో ప్రత్యర్థులపై పైచేయి సాధిస్తోంది. గతేడాది పొట్టి కప్‌ను ఇలాగే సొంతం చేసుకుంది. ఇప్పుడు మరో 'మినీ కప్' కోసం సిద్ధమైంది. అప్పట్లో కీలకమైన ముగ్గురు ప్లేయర్లు ఉన్నారు కాబట్టి.. గెలిచామంటారా. వారి 'స్థానాల'ను భర్తీ చేసి టీమ్‌ఇండియాను విజయతీరాలకు చేర్చే ఆటగాళ్లు ఇప్పుడూ ఉన్నారు. ఆసియా కప్ భారత స్క్వాడ్‌పై ఓ లుక్కేద్దాం పదండి..**

ఆ స్థానాలను భర్తీ చేసేలా..

2024లో పొట్టి కప్‌ను సొంతం చేసుకోవడంలో బ్యాటింగ్ ద్వయం రోహిత్ విరాట్ కీలక పాత్ర పోషించారు. యువ క్రికెటర్లను కాదని సీనియర్లు ఓపెనర్లుగా వచ్చారు. దాదాపు 17 ఏళ్ల తర్వాత రెండో టైటిల్‌ను టీమ్‌ఇండియా ఖాతాలో వేశారు. వారు రిటైర్‌మెంట్ ఇచ్చిన నేపథ్యంలో ఆ స్థానాలను భర్తీ చేసేలా భారత మేనేజ్‌మెంట్ ఇప్పటికే ప్లేయర్లను సిద్ధం చేసింది. దూకుడుకు మారుపేరుగా మారిన అభిషేక్ శర్మతోపాటు ఇన్నింగ్స్‌ను ప్రారంభించేందుకు సంజు శాంసన్ లేదా శుభ్‌మన్ గిల్ రెడీ అయిపోయారు. టీ20ల్లో అత్యధిక స్ట్రైక్‌రేట్ కలిగిన క్రికెటర్లలో అభిషేక్ ముందుంటాడు. ఈ ఫార్మాట్‌లో టాప్ ర్యాంకర్ కూడా అతడే. ఇక ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లోనూ, అంతకుముందు ఐపీఎల్‌లోనూ శుభ్‌మన్ గిల్ అద్భుత ఫామ్‌తో పరుగులు రాబట్టాడు. సంజు అయితే ఓపెనర్‌గా శతకాల రికార్డు నమోదు చేసిన సంగతి తెలిసిందే.




సీనియర్లను మరిపించేలా వీరు ఆడతారనడంలో సందేహం లేదు.

**టీ20ల్లో భారత బ్యాటర్ల స్ట్రైక్ రేట్ ఇదీ!**

**ఆల్‌రౌండర్ల కోటాలో...**

ఇటీవల కాలంలో హార్దిక్ పాండ్య పరిమిత ఓవర్ల క్రికెట్‌కే పరిమితమైన సంగతి తెలిసిందే. ఇటు బ్యాటింగ్‌లో మెరుపులు.. అటు బౌలింగ్‌లో సత్తా చాటుతూ పేస్ ఆల్‌రౌండర్‌గా కీలక పాత్ర పోషించడం మొదలెట్టాడు. గత టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ (వన్డే ఫార్మాట్)లోనూ పాండ్య ఆల్‌రౌండర్‌గా జట్టుకు అందించిన సేవలు మరువలేం. ఇప్పుడు ఆసియా కప్‌తోపాటు రాబోయే పొట్టి కప్ (2026)లోనూ పాండ్యదే కీలక పాత్ర అనడంలో సందేహం లేదు. ప్రముఖ స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టీ20లకు వీడ్కోలు పలికేశాడు. మరి అతడి స్థానాన్ని భర్తీ చేసేదెవరు? అనే ప్రశ్నకు అక్షర్ పటేల్ సరైన సమాధానం ఇచ్చాడు. బౌలింగ్‌తోనే కాకుండా బ్యాటింగ్‌లోనూ మాయ చేశాడు. లోయర్ ఆర్డర్‌లో విలువైన పరుగులు రాబడతాడని ఇప్పటికే నిరూపించాడు.

**అసలైన బలం కెప్టెన్ సూర్య..**

**మిస్టర్ 360గా పేరొందిన భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టులో ఉన్నాడంటే ప్రత్యర్థికి హడల్. అతడిని ఔట్ చేయాలంటే పెద్ద కసరత్తే చేయాలి. మైదానం నలువైపులా షాట్లు కొట్టడం అతడి స్పెషాలిటీ. ఇటు కొడతాడని ఫీల్డింగ్ సెటప్ పెట్టుకుంటే.. విభిన్నమైన షాట్‌తో బంతిని మరో వైపు బౌండరీని దాటిస్తాడు. టీ20 ర్యాంకుల్లో అభిషేక్ శర్మ తొలి స్థానంలో ఉంటే.. సూర్యకుమార్ యాదవ్ ఆరో ప్లేస్. గతంలో సూర్యనే టాపర్. ఇక మూడో ర్యాంకర్ తిలక్ వర్మను కూడా మరిచిపోలేం. ఈ యువ బ్యాటర్ తనకు వచ్చిన ప్రతి ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాడు. తిలక్ కోసం తనకిష్టమైన వన్‌డౌన్‌ను సూర్య త్యాగం చేశాడంటే.. ఈ హైదరాబాదీ కుర్రాడి ఆటతీరు ఏ స్థాయిలో ఉంటుందో అంచనా వేయొచ్చు. ఆసియా కప్‌లో అదరగొడితే.. రాబోయే ప్రపంచ కప్ జట్టులోనూ స్థానం సంపాదించుకోవడం మరింత తేలికవుతుంది.**

## వారికి ఆరాధ్యుడు.. వీరికేమో అక్కసు: 'కెప్టెన్ కూల్'పై ఎందుకింత చర్చ..?



మెగా టోర్నీలో జట్టు గెలిచిందంటే తప్పకుండా ఆ కెప్టెన్‌కు పేరొస్తుంది. ఓడినా అంతే.. సరిగ్గా నడిపించలేదని విమర్శలూ ఎదుర్కోవాల్సిందే. కానీ, టీమ్‌ఇండియాకు మూడు ఐసీసీ కప్‌లను అందించిన భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ విషయంలో మాత్రం మన మాజీల నుంచి బోలెడు విమర్శలే వినిపిస్తాయి. అదే సమయంలో విదేశీ యువ క్రికెటర్లకు మాత్రం అతడే మార్గదర్శిగా నిలిచాడు. ఇటీవల ధోనీపై వస్తోన్న కామెంట్లను ఓ సారి గమనిద్దాం..

తన కుమారుడి విషయంలో యోగ్‌రాజ్ సింగ్..

యువరాజ్ సింగ్ అద్భుతమైన ప్లేయర్ కాదనడం లేదు. ధోనీ వల్లే తన కుమారుడికి రావాల్సినంత పేరు, కెప్టెన్సీ రాలేదనేది అతడి తండ్రి యోగ్‌రాజ్ ఆక్రోశం. టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్‌ల్లో యువీ అద్భుతంగా ఆడాడు. అయితే, సారథ్య బాధ్యతలు అప్పగించడం వెనుక మేనేజ్‌మెంట్‌దే తుది నిర్ణయం. ఇందులో ధోనీ ఏం చేశాడనేది కెప్టెన్ కూల్ అభిమానుల ప్రశ్న? మెగా టోర్నీల్లో నాయకుడిగా ధోనీ పాత్రను తక్కువ చేయాల్సిన అవసరం లేదనేది క్రికెట్ విశ్లేషకుల మాట. అంతకుముందు 2007 వన్డే ప్రపంచ కప్‌లో భారత్‌కు ఘోరపరాభవం ఎదురైంది. దాని నుంచి బయటపడి తొలి టీ20 ప్రపంచ కప్ బరిలోకి దిగిన టీమ్‌ఇండియాను ధోనీ సూపర్‌గా నడిపించాడు. జట్టును గెలిపించాడు. విజేతగా నిలిపాడు. 2011 వన్డే వరల్డ్ కప్‌లోనూ సీనియర్లతో కూడిన టీమ్‌ఇండియా ఛాంపియన్‌గా నిలవడంలో మహీ కెప్టెన్సీ ముఖ్యభూమిక పోషించింది.

నేనూ ధోనీలా అవుతా..: పాక్ మహిళా జట్టు సారథి

పాకిస్థాన్ మహిళా జట్టు సారథి ఫాతిమా సనా మాత్రం తనకు ధోనీనే ఆదర్శమని చెబుతోంది. అతడిలా నాయకత్వంలో మెరుగ్గా మారేందుకు ప్రయత్నిస్తానని చెప్పడం గమనార్హం. కెప్టెన్సీలో ధోనీని స్ఫూర్తిగా తీసుకుంటానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సనా వెల్లడించింది. భారీ టోర్నీల్లో సారథ్యం నిర్వహించడం చాలా టెన్షన్‌గా ఉంటుందని తెలిపింది. "ధోనీ కెప్టెన్సీ చేసిన ప్రతి మ్యాచ్‌ను చూశా. నేను సారథి అయ్యాక అలా ఉండాలని చాలాసార్లు అనుకొంటూనే ఉన్నా. ధోనీ ఇంటర్వ్యూలనూ మిస్ కాను" అని ఫాతిమా సనా వెల్లడించింది. మన మాజీలు మాత్రం ధోనీకి క్రెడిట్ ఇవ్వడంపై తమ అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉంటారు.

హుక్కా విమర్శలతో ఇర్ఫాన్ పఠాన్..

భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తన కెరీర్ త్వరగా ముగిసిపోవడానికి పరోక్షంగా ధోనీనే కారణమంటూ వ్యాఖ్యలు చేశాడు. తనతో కలిసి హుక్కా తాగేవారికే ధోనీ అవకాశాలు ఇస్తాడనేలాంటి కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అయిన తన సోదరుడు యూసఫ్ పఠాన్‌ను తుది జట్టులోకి తీసుకొనేందుకు తనకు ఛాన్స్ ఇవ్వలేదనీ ఇర్ఫాన్ చెప్పాడు. ఏ కెప్టెన్ అయినా తన తుది జట్టు బలంగా ఉండాలనే కోరుకుంటాడు. అందుకోసం కూర్పులో ఒక్కోసారి ఒక్కోలా మార్పులు చేస్తుంటారు. తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలకు చెక్ పెట్టేలా.. ధోనీతో కలిసి హుక్కా తాగుతానంటూ ఇర్ఫాన్ పోస్టు పెట్టాడు. అయితే, ఇంతటి ఆ వివాదానికి చెక్ పడుతుందని మాత్రం చెప్పలేని పరిస్థితి.

డెవాల్డ్ బ్రెవిస్ మాత్రం మరోలా..

ఐపీఎల్‌లో యువ క్రికెటర్లకు ఎక్కువ అవకాశాలు ఇవ్వడంలో ముందుండే సారథి ధోనీ. ఈ విషయం క్రికెట్ విశ్లేషకులు కాదు స్వయంగా ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వారే చెబుతారు. దేశవాళీ క్రికెటర్లను తన జట్టులోకి తీసుకొనేందుకూ మొగ్గు చూపిస్తాడు. విదేశీ క్రికెటర్ల విషయంలోనూ సలహాలు, సూచనలు ఇవ్వడంలో ధోనీ ఎప్పుడూ సిద్ధమే. తాజాగా దక్షిణాఫ్రికా యువ ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించాడు. "ధోనీతో కలిసి ఆడటం ఎప్పటికీ గొప్ప అనుభవమని చెబుతా. వ్యక్తిగా ఎంత హుందాగా ఉంటాడో.. క్రికెటర్‌గానూ యువ క్రికెటర్లకు సలహాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటాడు. ధోనీతో తరచూ క్రికెట్ గురించే కాకుండా వ్యక్తిగత విషయాలనూ మాట్లాడుతూనే ఉంటా" అని బ్రెవిస్ వెల్లడించాడు. చివరిగా: భారత క్రికెట్‌కు తొలి వరల్డ్ కప్ అందించిన కపిల్ దేవ్‌పైనా కొందరు విమర్శలు గుప్పించడం గమనార్హం. టీమ్‌ఇండియాకు వరల్డ్ కప్ అందిస్తే చాలు వ్యక్తిగతంగా వారిని టార్గెట్ చేయడం అలవాటుగా మారిందేమోనని క్రికెట్ విశ్లేషకులు వ్యాఖ్యానించారు. ఎందుకంటే ధోనీ కూడా వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెనే కదా. మరి ఈ 'విమర్శల' దాడి ఎంతవరకూ కొనసాగుతుందో చూడాలి.

# ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్.. రెండు పతకాలు ఖాయం



సౌత్ కొరియా వేదికగా జరుగుతున్న ఆర్చరీ ఛాంపియన్ షిప్2025లో భారత ఆర్చర్లు సత్తా చాటారు. ఈ మెగా ఈవెంట్‌లో భారత్‌కు రెండు పతకాలు ఖాయమయ్యాయి. రిషబ్ యాదవ్, అమన్ సైని, ప్రథమేష్ ఫుగేలో కూడిన భారత పురుషల జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది.

తొలి రౌండ్‌లో భారత బృందానికి బై లభించడంతో నేరుగా రెండో రౌండ్‌లో అడుగుపెట్టింది. ఈ క్రమంలో సెకెండ్ రౌండ్‌లో ఇండియన్ టీమ్‌కు ఆస్ట్రేలియా నుంచి గట్టి పోటీ ఎదురైంది. నిర్ణీత సమయంలో రెండు జట్ల పాయింట్లు 232232 సమం కావడంతో షూట్‌ఆఫ్ నిర్వహించారు. షూట్‌ఆఫ్‌లో 3028 తేడాతో భారత్ విజయం సాధించింది.

అనంతరం క్వార్టర్ ఫైనల్‌లో యూఎస్‌పై (234 233) ఒక్క పాయింట్ తేడాతో భారత్ గెలుపొందింది. క్వార్టర్స్‌లో భారత్ ఆరంభం నుంచి వెనకబడి ఉన్నప్పటికి ఆఖరిలో ఆర్చర్లు అద్భుతాలు చేయడంతో యూఎస్‌పై పైచేయి సాధించింది.

ఇక సెమీఫైనల్లో మూడవ సీడ్ టర్కీ(234232 )ని రెండు పాయింట్ల తేడాతో ఓడించి తమ ఫైనల్ బెర్త్‌ను టీమిండియా ఖారారు చేసుకుంది. ఆదివారం జరగనున్న ఫైనల్లో ఫ్రాన్స్‌ను భారత్ బృందం ఎదుర్కొనుంది. భారత్ ఫైనల్ చేరడంలో రిషబ్ యాదవ్‌ది కీలక పాత్ర. క్వాలిఫయింగ్ రౌండ్‌లో 709 పాయింట్లతో భారత తరపున టాప్ స్కోరర్‌గా నిలిచిన రిషబ్.. క్వార్టర్స్, సెమీస్‌లోనూ సత్తాచాటాడు.

ఆ తర్వాత రిషబ్ యాదవ్.. వెన్నం జ్యోతీ సురేఖతో కలిసి కాంపౌండ్ మిక్సిడ్ టీమ్ విభాగంలో భారత్‌ను ఫైనల్‌కు చేర్చాడు. సెమీఫైనల్లో చైనీస్ తైపీపై 157155 పాయింట్లతో తేడాతో ఈ భారత ద్వయం విజయం సాధించింది. ఆదివారం ఫైనల్లో నెదర్లాండ్స్‌తో తలపడనున్నారు.

# భారత్‌కు వచ్చేందుకు పాక్ క్రికెట్ టీమ్ నిరాకరణ..?

మహిళల వన్డే ప్రపంచ కప్ ఓపెనింగ్ సెర్మనీ కోసం పాకిస్తాన్ క్రికెట్ జట్టు భారత్‌లో అడుగుపెట్టేందుకు నిరాకరించినట్లు తెలుస్తుంది. ఈ టోర్నీ ఓపెనింగ్ మ్యాచ్‌కు ముందు గౌహతిలోని బార్సపరా స్టేడియంలో ప్రారంభ వేడుకలు జరగాల్సి ఉన్నాయి. ఇందు కోసం టోర్నీలో పాల్గొనే జట్లన్నీ హాజరుకానున్నాయి. అయితే భారత్‌తో సత్సంబంధాలు లేని కారణంగా పాక్ ఈ వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది.ఓపెనింగ్ సెర్మనీలో ప్రముఖ బాలీవుడ్ గాయని శ్రేయా ఘోసల్‌తో లైవ్ పెర్ఫార్మెన్స్ ఏర్పాటు చేయబడింది. ఈ వేడుకను ఐసీసీ గ్రాండ్‌గా ప్లాన్ చేసింది. ఓపెనింగ్ సెర్మనీ అనంతరం కెప్టెన్ల ఫోటో షూట్, ప్రత్యేక మీడియా సమావేశం కూడా జరుగనున్నాయి. వీటికి కూడా పాక్ దూరం కానుందని సమాచారం.

భారత్-పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు 2008 నుంచి నిలిచిపోయిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ సంబంధాలు మరింత క్షీణించాయి. బీసీసీఐపీసీబీ ఒప్పందం మేరకు ఇరు జట్లు కేవలం ఐసీసీ టోర్నీల్లో మాత్రమే తలపడనున్నాయి. అది కూడా తటస్ట వేదికల్లో మాత్రమే. త్వరలో ప్రారంభం కాబోయే వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్ తమ మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడనుంది. ఆ జట్టు అక్టోబర్ 2న తమ తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. భారత్‌పాకిస్తాన్ మ్యాచ్ అక్టోబర్ 5న కొలొంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరుగనుంది.



# సౌతాఫ్రికాతో మూడో వన్డే.. ఇంగ్లండ్ తుది జట్టు ప్రకటన! స్టార్ ప్లేయర్‌కు చోటు

సౌతాఫ్రికాతో ఇప్పటికే మూడు వన్డేల సిరీస్‌ను 20 తేడాతో కోల్పోయిన ఇంగ్లండ్ ఆఖరి మ్యాచ్‌కు సిద్దమైంది. ఆదివారం సౌతాంప్టన్ వేదికగా జరగనున్న మూడో వన్డేలో ఎలాగైనా గెలిచి వైట్ వాష్ నుంచి తప్పించుకోవాలని ఇంగ్లండ్ భావిస్తోంది.ఈ క్రమంలో మూడో వన్డేకు తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఇంగ్లండ్ క్రికెట్ శనివారం ప్రకటించింది. ఇంగ్లండ్ తమ తుది జట్టులో కేవలం ఒకే ఒక మార్పు చేసింది. పేసర్ సాకిబ్ మహమూద్ స్థానంలో బౌలింగ్ ఆల్‌రౌండర్ జామీ ఓవర్టన్ జట్టులోకి వచ్చాడు. ఓవర్టన్ ఇటీవలే రెడ్‌బాల్ క్రికెట్ నుంచి తాత్కాలిక విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. తొలి రెండు వన్డేల్లో విఫలమైన బెన్ డకెట్‌ను మూడో వన్డేకు కొనసాగించారు. అయితే డకెట్‌కు ప్రోటీస్‌తో టీ20ల నుంచి మాత్రం సెలక్టర్లు తప్పించారు. గత కొంతకాలంగా అవిరామంగా క్రికెట్ ఆడుతుండడంతో అతడికి విశ్రాంతి ఇచ్చారు. కాగా తొలి వన్డేలో సఫారీల చేతిలో 7 వికెట్ల తేడాతో ఘోర ఓటమి చవిచూసిన ఇంగ్లండ్.. అనంతరం రెండో వన్డేలో పోరాడి ఓడింది. దీంతో సిరీస్‌ను కోల్పోయింది.




వరుస ఓటములతో సతమతమవుతున్న ఇంగ్లండ్ వన్డే ప్రపంచకప్2027కు నేరుగా అర్హత సాధించే అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఈ క్రమంలో ఇంగ్లండ్‌కు తదుపరి వన్డే మ్యాచ్‌లు చాలా కీలకంగా మారనున్నాయి.మూడో వన్డేకు ఇంగ్లండ్ తుది జట్టు

జేమీ స్మిత్, బెన్ డకెట్, జో రూట్, హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), జాకబ్ బెథెల్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, బ్రైడాన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్

# బాబర్ ఆజంకు పిలుపు.. రిజ్వాన్, నసీం షా అక్కడే!




పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం గత కొంతకాలంగా నిలకడలేమి ఫామ్‌తో సతమతమవుతున్నాడు. మూడు ఫార్మాట్లలోనూ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక విమర్శలు మూటగట్టుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ టీ20 జట్టులో చోటు కోల్పోయిన బాబర్.. ఆసియా కప్2025 టోర్నీకి కూడా ఎంపిక కాలేకపోయాడు.అయితే, తాజాగా బాబర్ ఆజంకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు పిలుపునిచ్చింది. సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్ నేపథ్యంలో.. లాహోర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీలో జరిగే శిక్షణా శిబిరంలో పాల్గొనాల్సిందిగా ఆదేశించింది. కాగా సెప్టెంబరు 9 28 వరకు ఈ సన్నాహక శిబిరం కొనసాగనున్నట్లు తెలుస్తోంది.ఇందుకోసం సెప్టెంబరు 8నే ఎన్‌సీఏలో రిపోర్టు చేయాల్సిందిగా పీసీబీ ఆటగాళ్లను ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. మొత్తంగా పదకొండు మంది ఇందులో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. అయితే, వన్డే కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్‌తో పాటు పేసర్ నసీం షా మాత్రం ఈ శిక్షణా శిబిరానికి దూరం కానున్నారు. వారిద్దరు ప్రస్తుతం కరేబియన్ ప్రీమియర్ లీగ్‌తో బిజీగా ఉన్నారు.

అయితే, బాబర్‌తో పాటు అబ్దుల్లా షఫీక్, అలీ రెజా, అజాన్ అవైస్, సాజిద్ ఖాన్, రొహైల్ నజీర్ కూడా ఈ సన్నాహక శిబిరానికి హాజరుకానున్నట్లు సమాచారం.ముక్కోణపు సిరీస్‌లో ఫైనల్లో పాక్ బ్యాటింగ్‌లో ఫఖర్ జమన్ (44 బంతుల్లో 77 నాటౌట్; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు), స్పిన్ బౌలింగ్‌తో అబ్రార్ అహ్మద్ (4-0-9-4) పాకిస్తాన్‌ను గెలిపించి ముక్కోణపు సిరీస్ ఫైనల్‌కు చేర్చారు. టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ సిరీస్‌లో భారత కాలమానం ప్రకారం గురువారం అర్ధరాత్రి దాటాక ముగిసిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ 31 పరుగుల తేడాతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)పై గెలుపొందింది.

మొదట పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఓపెనర్లు ఫర్హాన్ (16), అయూబ్ (11) విఫలమైనా... ఫఖర్ ధాటిగా ఆడాడు. ఆఖర్లో మొహమ్మద్ నవాజ్ (27 బంతుల్లో 37 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడాడు. అనంతరం 172 పరుగుల లక్ష్యంతో దిగిన యూఏఈ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 140 పరుగులే చేయగలిగింది.

ఓపెనర్ అలీషాన్ (51 బంతుల్లో 68; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఒంటరి పోరాటం చేశాడు. మిగిలిన బ్యాటర్లలో ఏ ఒక్కరు చెప్పుకోదగ్గ పరుగులే చేయలేకపోవడంతో జట్టుకు ప్రతికూలంగా మారింది. లెగ్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ యూఏఈ బ్యాటర్లకు స్పిన్ ఉచ్చు బిగించాడు. రేపు పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్‌ల మధ్య టైటిల్ పోరు జరుగనుంది.